بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّى عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఖుత్బా జుమా సారాంశము – బైతుల్ ఫుతూహ్ – లండన్

దివి: 30.05.2014 నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరము హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

అహ్మదియ్యా సంస్థను ఏకతాటిపై నిలిపి అల్లాహ్ గొప్ప మేలు చేసెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తర్వాత ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమయ్యెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరణము తర్వాత వారు అల్‌వసియ్యత్ పుస్తకములో తెలిపినట్లు సంస్థ సభ్యులు సంపూర్ణ విధేయతతో ఖిలాఫత్‌ను స్వీకరించినట్లు అహ్మదియ్యా సంస్థ 106 సం॥ చరిత్ర సాక్ష్యముగా నిలిచినది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం స్థానము, గొప్పతనమును గ్రహించిన సంస్థ ఖిలాఫత్‌తో ముడిపడి వుండడమే మేలని కూడ తెలిసికొనెను. ఇందులోనే సంస్థ ఐక్యత, సంస్థ ప్రగతి గలదు. దీనితోనే అహ్మదియ్యా, ఇస్లాం శత్రువుల దాడులకు సమాధానమిచ్చు శక్తి మనలో పుట్టును. దుఆల వైపు మనము దృష్టి సారింతుము. దైవ ఏకత్వ వాస్తవికతను మనము గ్రహించగలము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో అల్లాహ్ చేసిన వాగ్దానములకు మనము వారసులగుదుము. ప్రతి ఇబ్బంది, కష్టమునకు అల్లాహ్ ఆస్థానములో సాష్టాంగము చేయవలెనని నేను గత జుమాలో కూడ తెలిపితిని. ప్రాపంచిక నిరసన పద్ధతితో మనకు సంబంధము లేదు. అల్లాహ్ అనుగ్రహములను ఆకర్షించుటకు, బాధల నుండి విముక్తి పొందుటకు శాంతియుత ఆశ్రయము పొందుటకు నేను చెప్పినట్లు ఖిలాఫత్‌తో సంబంధమేర్పరచుకొని దుఆ, ప్రార్థనల వైపు దృష్టి సారించవలెను. ఇవే మన నిజమైన ఆయుధములు. వీటినే మనము ఎల్లప్పుడు పూర్తిగా నమ్మవచ్చును. దుఆల ఆయుధములను వదిలి చిన్న, తాత్కాలిక ఆయుధము వైపు మనము చూసినచో మనకు విజయము లభించదు. చిన్న ఆయుధములతో ఎవరికి విజయము లభించదు, లభించలేదు. ఈ దుఆలతోనే విజయము లభించినట్లు మనకు ప్రవక్తల చరిత్ర తెలుపును. ప్రత్యేకంగా ఇస్లాం, ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చరిత్ర, ఖిలాఫతె రాషిదహ్ హయాంను మనము చూచినచో ప్రాపంచిక శక్తితో కాక అల్లాహ్ అనుగ్రహములతో విజయము లభించినట్లు తెలియును. అల్లాహ్ వాగ్దానముల ప్రకారము విజయములు లభించినవి. కాని వాగ్దానములన్ని యున్నను ప్రాణ త్యాగము చేయవలసి వచ్చెను. ప్రార్థనల నాణ్యతను పెంచవలసివచ్చెను. ఈ ప్రార్థనలు, త్యాగములు అల్లాహ్ అనుగ్రహములకు వారసులను చేయును. సుదీర్ఘ కాలపు బాధలు, కష్టములు, పరీక్ష మానవునికి కలత కలిగించుననుటలో సందేహము లేదు. ఇటువంటి సమయములో విశ్వాసులు, ప్రవక్త కూడ متی نصر اللہ అల్లాహ్ సహాయమెప్పుడొచ్చునని అందురు. కలత చెంది వారి హృదయముల నుండి ఈ పిలుపు వెలువడును. నిరాశగా కాక అల్లాహ్ దయను పురికొల్పుటకు, అతని అనుగ్రహమును పొందుటకు, తమను తాము పూర్తిగా అల్లాహ్ జోలిలో పడవేయుచు, తమ దుఆలను ఉత్తమ దశకు చేర్చుచు, త్యాగపు ప్రమాణములను

స్థాపించుచు ఈ పిలుపునిత్తురు. అప్పుడు **اَلا اِنَّ نَصْرَ اللهِ قَرِیْبٌ** వినుము అల్లాహ్ సహాయము సమీపములోనే వున్నదని అల్లాహ్ వైపు నుండి బదులొచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో కూడ అల్లాహ్ ఇటులనే చెప్పబడెను. వివిధ సమయములలో అల్లాహ్ సహాయము సమీపమునకు వచ్చిన దృశ్యాలను వారు చూసిరి. వారికి కూడ దైవవాణిలో ఇటులనే చెప్పబడెను. ఆచరణలో కూడ చూసిరి. మనము కూడ వివిధ సందర్భాలలో ఈ దృశ్యాలను చూసినాము, చూస్తుంటాము. ఇన్షాఅల్లాహ్ భవిష్యత్తులో కూడ చూచెదము.

అల్లాహ్ ఇట్లు నుడివెను. (అన్నమల్ : 63)

**اَمَّنْ یُّجِیْبُ الْمُضْطَرَّ اِذَا دَعَاہُ وَیَکْشِفُ السُّوْءَ وَیَجْعَلُکُمْ خُلَفَآءَ الْاَرْضِ ءَاِلٰہٌ مَّعَ اللهِ قَلِیْلاً مَّا تَذَکَّرُوْنَ**

అనగా విలపించుచు పిలుచువాని ప్రార్థనను స్వీకరించి, బాధను నివారించు వాడెవడు? మిమ్ములను భూమికి వారసులుగా చేయును. అల్లాహ్‌తో మరో ఆరాధ్య దైవమున్నదా ? మీరు ఉపదేశము పొందునది చాలా తక్కువ.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ విషయము గురించి ఇట్లనిరి. అల్లాహ్ ఎంతో స్వయంభువు. విలపించుచు పదే పదే యాచించనిదే అతడు పట్టించుకోడు. ఒకరి భార్య. పిల్లలు వ్యాధికి గురైనప్పుడు లేదా కఠిన వ్యాజ్యము ఎదురైనప్పుడు ఎటుల విలపించును. కనుక దుఆలో కూడ ఇటువంటి నిజమైన వ్యాకులత, విలపించు స్థితి పుట్టనంత వరకు ఏమాత్రం ప్రభావము చూపక అవివేక కార్యమగును. అల్లాహ్ తెలిపినట్లు **اَمَّنْ یُّجِیْبُ الْمُضْطَرَّ اِذَا دَعَاہُ وَیَکْشِفُ السُّوْءَ** ఆమోదమునకు విలపించుట తప్పనిసరి.

కావున గతము కంటే ఎక్కువ మన దుఆలలో శ్రద్ధ వహించి, విలపించు స్థితిని పుట్టించవలసిన అవసరము గలదు. అల్లాహ్ దయను పురికొల్పవలసిన అవసరము గలదు. గతములో కూడ అహ్మదియ్య సంస్థ సర్వోత్సవాల సమయమున హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ (రహ్మ) తెలిపిన, తర్వాత నేను కూడ ఖిలాఫత్ సర్వోత్సవాల సమయమున చెప్పిన దుఆలను ఇప్పుడు చెప్పదలచితిని. వీటిని మరచి పోకూడదు, తగ్గించకూడదు, సదా చేయవలెను. శాశ్వతముగా తమ జీవిత భాగముగా చేయవలెను. మన ప్రార్థనలను అతి శ్రద్ధతో నిర్ణీత రీతిలో చేయుటకు ప్రయత్నించవలెను. అప్పుడే వాటి హక్కు చెల్లించు వారమగుదుము.

గుర్తుంచుకొనుటకు మరల చెప్పెదను. మొదటగా ఫాతిహా అధ్యాయమును తరచుగా చదవవలెను. నమాజ్‌లో చదువు దురూద్ షరీఫ్‌ను అధికంగా చదవవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు దైవవాణి ద్వారా నేర్పబడిన **سُبْحَانَ اللهِ وَبِحَمْدِہٖ سُبْحَانَ اللهِ الْعَظِیْمِ اَللّٰھُمَّ صَلِّ عَلٰی مُحَمَّدٍ وَّاٰلِ مُحَمَّد** దుఆను అధికంగా చదువుము. ఒక హదీస్‌లో హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు కథనము మేరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రవచించిరి. రెండు వాక్యములు గలవు. పలుకుటలో అవి నాలుకపై చాలా తేలికైనవి. కాని తరాజులో చాలా బరువైనవి. అవి దయామయుడైన అల్లాహ్‌కు చాలా ఇష్టమైనవి. అవి **سُبْحَانَ اللهِ وَبِحَمْدِہٖ سُبْحَانَ اللهِ الْعَظِیْمِ**. ఇవి దయామయుడైన అల్లాహ్‌కు చాలా ఇష్టమైనవి. కావున అల్లాహ్ దయను పురికొల్పుటకు ఈ దుఆ చాలా అవశ్యము.

ఈ దుఆను ఇప్పుడు కూడ చదువవలెను. (ఆలె ఇమ్రాన్:9)

رَبَّنَا لَاتُزِغْ قُلُوْبَنَا بعْدَ اِذْ ھَدَیْتَنَا وَھَبْ لَنَا مِنْ لَّدُنْکَ رَحْمَۃً اِنَّکَ اَنْتَ الْوَھَّابُ

అనగా ఓ మా ప్రభువు! నీ ఉపదేశము మేము పొందిన తర్వాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదించుము. నిశ్చయముగా నీవే వర ప్రదాతవు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అస్తమయమైన తర్వాత వారిని హజ్రత్ నవాబ్ ముబారక బేగం గారు స్వప్నములో చూసిరి. పై దుఆను తరచుగా చదవవలెనని వారు నొక్కిచెప్పిరి. హజ్రత్ ఖలీఫా అవ్వల్ గారికి వారీ స్వప్నము వినిపించగా వారిట్లనిరి. ఇక ముందు నేనెప్పుడు దీనిని చదవకుండా వుండను. అధికంగా చదివెదను. ఇందులో విశ్వాస దృఢత్వమును అల్లాహ్‌తో కోరడముతో పాటు ఖిలాఫత్ వ్యవస్థతో ముడిపడివుండుటకు కూడ పెద్ద దుఆ గలదు. మరో దుఆ కూడ గలదు. దీనిపై కూడ శ్రద్ధ వహించవలసిన అవసరము గలదు.

رَبَّنَا اَفْرِغْ عَلَیْنَا صَبْراً وَثَبِّتْ اَقْدَامَنَا وَانْصُرْنَا عَلَی الْقَوْمِ الْکٰفِرِیْنَ

(అల్‌బఖరహ్:251) అనగా ఓ మా ప్రభువు! మా పై సర్వ క్షమాశక్తిని వర్షించుము. యుద్ధ రంగమున మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులకు వ్యతిరేకముగా మాకు సహాయము నందించుము.

ఒక కథనము ప్రకారము ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని జాతి నుండి ప్రమాదమును ఊహించినప్పుడు ఈ దుఆ చదివేవారు. اَللّٰھُمَّ اِنَا نَجْعَلُکَ فِیْ نُحُوْرِھِمْ وَنَعُوْذُبِکَ مِنْ شُرُوْرِھِمْ అనగా ఓ అల్లాహ్! వారి వంశ పరంపర అంతమై, వారి దుష్టత్వము నుండి మేము విముక్తి పొందేటట్లు నీవే వారిపై దాడి చేయుము. ఈ దుష్టుల, పీడనము సృష్టించువారి, హింసించువారి శక్తిని అంతము చేయువాడవు నీవే. వారిని అంతమొందించి వారి దుష్టత్వము నుండి మాకు రక్షణ కల్పించుము.

اَسْتَغْفِرُاللّٰہَ رَبِّیْ مِنْ کُلِّ ذَنْبٍ وَّاَتُوْبُ اَلَیْہِ దుఆ గలదు. ఒక స్వప్నము ఫలితముగా رَبِّ کُلُّ شَئْیٍ خَادِمُکَ رَبِّ فَاحْفَظْنِیْ وَانْصُرْنِیْ وَرْحَمْنِیْ ను అధికంగా చదవగలరని నేను చెప్పియుంటిని. ఇంకా ఈ దుఆ కూడ చేర్చగలరు.(ఆలె ఇమ్రాన్:148)

رَبَّنَا اغْفِرْلَنَا ذُنُوْبَنَا وَاِسْرَافَنَا فِیْ اَمْرِنَا وَثَبِّتْ اَقْدَامَنَا وَانْصُرْنَا عَلَی الْقَوْمِ الْکَافِرِیْنَ

అనగా ఓ మా ప్రభువు! మా పాపములను క్షమించుము. హద్దులు మీరిన మా నడవడిని క్షమించుము. అవిశ్వాసులను ఎదురొడ్డి ధృడముగా నిలుచుటకు మాకు సహాయపడుము.

ఇదే గాక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు దైవవాణి ద్వారా అందిన ఇంకో దుఆ గలదు. శత్రువు హద్దులు దాటినందున మనము కూడ దుఆలు చేయవలెను. నా సంస్థ, ఖాదియాన్ కొరకు దుఆ చేయుచుండగా ఇట్లు దైవవాణి అందెను. జీవిత ఉద్దేశమును విస్మరించనైనది. فَسَحِّقْھُمْ تَسْحِیْقاً అనగా నూరి వేయుము. ఈ నూరివేయుటతో నాకు సంబంధమేమిటని నేను ఆలోచిచంగా ఒక సం॥ బైతుద్దుఆపై వ్రాసియున్న ఈ దుఆను నేను చూచితిని.

بَرَبِّ فَاسْمَعْ دُعَائِیْ وَمَزِّقْ اَعْدَائِکَ وَاَعْدَائِیْ وَانْجِزْ وَعْدَکَ وَانْصُرْ عَبْدَکَ اَرِنَا اَیَّامَکَ وَشَهِّرْلَنَا حُسَامَکَ وَلَا تَذَرْ مِنَ الْکَافِرِیْنَ شَرِیْراً

అనగా ఓ అల్లాహ్! నీవు నా దుఆను వినుము. నీ శత్రువు, నా శత్రువును ముక్కలు ముక్కలు చేయుము. నీ వాగ్దానమును పూర్తి చేయుము. తన దాసునికి సహాయపడుము. తన దినమును చూపుము. మా కొరకు ఖడ్గము లేపుము. తిరస్కరించువారిలో ఏ దుష్టున్ని వదలకుము.

ఈ దుఆల వైపు అధికంగా దృష్టి సారించవలసిన అవసరము గలదు.

మన ఒక అతి ప్రియమైన, సన్మిత్రులు, ప్రజలకు ప్రయోజనకారి, అనేక ప్రత్యేక లక్షణములు గల వ్యక్తి అనగా డా॥ మహ్దీ అలీ ఖమర్ తండ్రి చౌద్రి ఫర్జంద్ అలి గారి పుణ్య కార్యములను ఇప్పుడు నేను తెలిపెదను. వీరు మే 26న రబ్వాలో షహీద్ చేయబడిరి. సంఘటన వివరాలిట్లు గలవు. ఉ॥ 5౦॥లకు వీరు బహిష్తి మఖ్బరకు పోవుచుండగా దారుల్‌ఫజల్ సమీపములో ఇద్దరు అపరిచిత యువకులు మోటర్ సైకిల్ మీద వచ్చి షహీద్ చేసిరి. 11 తూటాలు కాల్చగా డా॥ గారు అక్కడికక్కడే కన్నుమూసిరి. డా॥ గారి వంశీయులు గోఖ్వాల్, జిల్లా ఫైసల్‌ఆబాద్‌కు చెందిన వారు. వారి తండ్రి చౌద్రి ఫర్జంద్ అలి గారు యవ్వనంలోనే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సానీ రజియల్లాహు అన్‌హు హస్తముపై బైఅత్ చేయడంతో అహ్మదియ్య సంస్థలో వీరి వంశము చేరెను. తర్వాత వారి పెద్ద నాన్న కూడ బైఅత్ చేసిరి. ఆ తర్వాత వీరు రబ్వా వలసపోయిరి. డా॥ గారి తాత (తల్లి తరపున) మాస్టర్ జియావుద్దీన్ గారు నగర నివాసులలో ప్రధమ షహీద్‌గా కీర్తి పొందిరి. 1974 సం॥ లో సర్గోధ స్టేషన్‌లో ఫైరింగ్ వలన షహీద్ అయిరి. ఈ మాస్టర్ జియావుద్దీన్ గారు అప్పుడు దారుల్ బరకాత్ వీధి అధ్యక్షులు, తాలీముల్ ఇస్లాం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా నుండిరి. డా॥ షహీద్ గారు 23 సెప్టెంబర్ 1963 తేదీన రబ్వాలో జన్మించిరి. డా॥ గారు జన్మించిన రోజే హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ 'ఖమ్రుల్ అన్బియా' గారు మరణించియుండిరి. అందుకే డా॥ గారి తండ్రి గారు వీరి పేరులో 'ఖమర్' జోడించిరి. తర్వాత డా॥ గారి తాత హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) పేరులోని బషీరుద్దీన్ భాగమును వీరితో జోడించిరి. ఇటుల డా॥ గారి పూర్తి పేరు మహ్దీ అలీ బషీరుద్దీన్ ఖమర్ అయ్యెను. ఈ పేరే ప్రతి చోట వ్రాయబడును. డా॥ గారు ప్రాథమిక విద్య తాలీముల్ ఇస్లాం పాఠశాల, కళాశాల రబ్వాలోనే పొందిరి. అత్యంత తెలివైన విద్యార్థులలో వీరు పరిగణించబడేవారు. తర్వాత పంజాబ్ వైద్యకళాశాల ఫైసల్‌ఆబాద్‌లో వైద్య విద్య ప్రారంభించిరి. అక్కడ విద్యా కాలములోనే అహ్మదియులైనందున విద్యార్థులు వ్యతిరేకించిరి. పుస్తకములు, సామాగ్రి దగ్ధం చేసిరి., కావున కొంత కాలము వరకు తిరిగి రబ్వా వచ్చిరి. పరిస్థితులు సద్దుమనిగిన తర్వాత మరల వెళ్ళి విద్య ప్రారంభించిరి. MBBS పరీక్షలో ఉత్తీర్ణులైరి. 1989 నుండి 1991 వరకు రెండు సం॥లు ఫజ్లెఉమర్ ఆసుపత్రిలో సేవలందించిరి. తర్వాత తన తల్లితో కలిసి కెనడా వలసపోయిరి. కెనడాలో వైద్య పరీక్షలలో ఉత్తీర్ణులైన తర్వాత ఉద్యోగములో చేరిరి. మరల బ్రూక్‌ల్యాండ్ విశ్వవిద్యాలయము న్యూయార్క్ వెళ్ళిపోయిరి. అక్కడ కార్డియాలోజిలో స్పెలైజేషన్ చదివిరి. విద్య పూర్తయిన తర్వాత అమెరికాలోని కోలంబస్ ఓహాయూలో ఉద్యోగము ప్రారంభించిరి. అక్కడే స్థిరపడిరి. తాహిర్ ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పడిన తర్వాత వైద్యులకు నేను పిలుపున్చినప్పటి నుండి తాత్కాలిక సేవ కొరకు వారు పోయేవారు. ఇంతకు ముందు రెండు సార్లు పోయిరి. ఇప్పుడు మూడోసారి వచ్చిరి. సంస్థలో కూడ వివిధ హెూదాలో సేవలందించిరి. చాలా నిరాడంబరులు, మెతక వైఖరి మనస్తత్వంగలవారు. ప్రతి ఒక్కరితో సానుభూతిగా వ్యవహరించుచు వారి

కష్టములలో పాల్గొనేవారు. ఎప్పుడు ఎవరితో జగడమాడలేదు. డా|| గారి భార్య ఇట్లనిరి. నాతో కూడ చాలా మంచిగా వ్యవహరించేవారు. అన్ని విధాలా ఆనందపరచేవారు. తప్పులను విస్మరించేవారు. ఎప్పుడు ఏ బాధ కలగనివ్వలేదు. పిల్లల కొరకు అతి దయాళు తండ్రిగా నుండిరి. పిల్లల బోధన, శిక్షణ గురించి శ్రద్ధ వహించేవారు. స్వభావములో నిరాడంబరత యుండెను. భార్య తరపు బంధువులతో కూడ మంచిగా వ్యవహరించేవారు. నాకేదైనా విషయములో కొపము వచ్చినచో కోపగించుకోవద్దని సదా అనేవారు. వారి అత్తమ్మ ఇట్లనిరి. నేను అమెరికాలో వారి వద్ద ఐదు సం||లు గడిపినాను ఎప్పుడు గట్టి స్వరముతో మాట్లాడలేదు. తల్లి వలె నన్ను గౌరవించేవారు. అతిథులను గౌరవించే అలవాటు వారిలో యుండెను. సంస్థ కార్యక్రమాల సందర్భమున తన ఇంట్లో అతిథులను బస చేయించేవారు. విమానాశ్రయము నుండి తీసుకొచ్చే, వదిలిపెట్టే పని చేసేవారు. పేదలకు, అవసరములు గల వారికి సదా సహాయపడేవారు. అమరుడు తన వృత్తితో పాటు సాహిత్యములో పాల్గొనేవారు. మంచి కవిగా కూడ యుండిరి. వారి కవిత్వ క్రోడీకరణ 'బర్గ్ ఖయాల్' పేరున ముద్రణ దశలో వున్నది. ఇంకా కేలిగ్రాఫి (మంచి చేతివ్రాత) కూడ గొప్పగా చేసేవారు. ఖిలాఫత్‌తో ఎనలేని సంబంధముండెను. ప్రతి పిలుపును వెంటనే ఆచరించేవారు. అహమికతో చందా చెల్లించేవారు. కోలంబస్ మసీదు నిర్మాణములో భారీ నగదు సమర్పించిరి. దాని అలంకరణ పనులు కూడ చేసిరి. ఇంకా తన మాతృభూమిలో దారుర్రహ్మత్ ఘర్బిలో మసీదు నిర్మాణమునకు కూడ భారీ నగదు చెల్లించిరి. తాహిర్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌కు విరాళాలు సమర్పించుటలో ముందుండేవారు. అల్లాహ్ వైపు ఆహ్వాన (ఇస్లాం ప్రచార) ఉత్సాహము వారిలో అధికంగా యుండెను. అల్లాహ్ కృపానుసారము ధార్మిక విద్య కూడ చాలా యుండెను. యూట్యూబ్‌లో అహ్మదియేతరుల, విమర్శకులకు చాలా ప్రభావ రీతిలో సమాధానాలు ఇచ్చుటలో చురుకుగా నుండిరి. వారికి భార్య గౌ|| వజీహ మహ్ది, ముగ్గురు కుమారులుండిరి. చి|| అబ్దుల్లాహ్ అలి 15 సం||, హాషిమ్ అలి 7 సం||లు, అషర్ అలి 3 సం||లు. వారిపై దాడి జరగినప్పుడు ఈ చిన్న పిల్లవాడు వారి వెంట యుండెను.

వారి కవిత్వము గురించి చర్చ జరిగినందున దానిని ఉ||గా తెలిపెదను. 28 మార్చి 2014 తేదీన వారు చివరి కవిత్వము వ్రాసిరి. అందులోని రెండు మూడు వరుసలిట్లు గలవు.

موت کے روبرو کریں گے ہم زندگی کے حصول کی باتیں
نہ مٹا پائے گا یزید کوئی حق ہیں ابنِ بتول کی باتیں
سب فنا ہوگا پر رہیں گی تمام باقی اللہ رسول کی باتیں

అనగా మృత్యువు ఎదుట జీవితమును పొందుటను చర్చించెదము.
యజీద్ అంతము చేయలేదు. ఇబ్నె బతూల్ మాటలు సత్యమైనవే.
అన్ని అంతమగును. కాని అల్లాహ్, ప్రవక్త ప్రవచనములు మిగిలి యుండును.

వారి ఒక పాత పద్యమిట్లు గలదు.

اللہ تیری راہ میں یہی آرزو ہے اپنی    اے کاش کام آئے خونِ جگر ہمارا

అనగా ఓ అల్లాహ్! నీ మార్గములో మా కాలేయ రక్తము ఉపయోగపడును గాక అని నా కోరక. ఖిలాఫత్ కాంతి గురించి వారు ఒక కవిత్వము వ్రాసిరి. అందులో ఇట్లు వ్యాఖ్యానించిరి.

رحمتِ حق نے پلایا ہے یوں جام زندگی        کہ بندھا اپنا خلافت سے نظامِ زندگی

అనగా అల్లాహ్ కృప జీవితమునకొక పానీయము త్రాగించెను.

మన జీవిత వ్యవస్థయే ఖిలాఫత్‌తో ముడిపడెను.

رشک ہے شمس وقمر کونورِ استخلاف پر        ابلیس کے چیلوں پہ ہے تاریک شام زندگی

అనగా ఖిలాఫత్ కాంతిపై సూర్యచంద్రాదులకు కూడ అసూయ గలదు.

ఇబ్లీస్ అనుచరుల జీవితములో అంధకారము ప్రబలెను.

మన సంస్థ ముబల్లిఘ్ అయిన హాదీ అలి చౌధ్రి గారు ఇక్కడ కూడ చాలా కాలము వరకుండిరి. డా॥ గారు వీరి చిన్న తమ్ముడు. మా సోదరుడు అసాధారణ వ్యక్తని హాది అలీ గారనిరి. వారి మరణము వంశము కొరకు ఒక పెద్ద బాధగా నున్నను అల్లాహ్ కృపానుసారము మా వంశము అల్లాహ్ ఇష్టముతో ఇష్టపడి. సహనము, కృతజ్ఞతతో వున్నది. షహీద్ గారి ఈ మెలిల్స్‌లో ఇట్లు వ్రాసి యుండెడిది. قُوْلُوْا لِلنَّاسِ حَسَنًا చిన్న తనము నుండే అతి ప్రియమైన, ఆలోచనాత్మక, సత్‌స్వభావము కలవారై యుండిరి. వృధా పనుల నుండి ఎల్లప్పుడు దూరముండేవారు. చాలా ఇష్టము, క్రమంతప్పకుండా నమాజ్ చేసేవారు. బాల్యము నుండే ఉపశాఖలలో కార్యశీల సభ్యులుగా నుండిరి. బాల్యములో ఉ॥ ఫజర్ నామజు కొరకు ప్రజలను నిద్రలేపుటకు సల్లి అలా చదివేవారు. బాల్యము నుండే ధార్మిక పుస్తకములు చదివే ఆసక్తి కలిగి యుండిరి. సంస్థ పుస్తకములను చిన్నప్పటి నుండే చదవడం ప్రారంభించిరి.

ఖిలాఫత్‌తో విడదీయరాని సంబంధముండెను. నేను 2012 సం॥లో అమెరికా కోలంబస్ పర్యటించినప్పుడు రాత్రంతా జాగారము చేసి మసీదు ఆలంకరణ, అందమైన చేతి వ్రాత పనులు చేసిరి. ఎన్నో బ్యానర్లు కట్టిరి. వారి సోదరుడు హాది గారు కూడ వారి వెంట వుండిరి. రాత్రంతా మసీదులో పనిచేసినను ఉ॥ ఆసుపత్రిలో తన విధులు కూడ నిర్వర్తించిరి. మసీదు అలంకరణపై అయిన ఖర్చు మొత్తం ఎల్లప్పుడు వారే భరించేవారు. మసీదులో పని చేసేటప్పుడు వారింత గొప్ప వైద్యులని ఎవరు ఊహించేవారు కాదు. సదా నిరాడంబరతతో సేవ చేసేవారు. ధన త్యాగములో మొదటి వరుసలో నిలిచిరి.

డా॥ ముబష్షిర్ గారిట్లు వ్రాసిరి. పేదలకు సదా సహాయము చేసేవారు. గత సం॥ వచ్చినప్పుడు బ్యాంక్ అకౌంటు తెరిచి నేనిక్కడ డబ్బులు వేసినాను అవసరము గల వారికి సహాయము చేయగలరని నాతో చెప్పిరి. ఒక విశ్రాంత ఉద్యోగి గృహ నిర్మాణానికి డబ్బులు అవసరమున్నవి. వారికి ఒక లక్ష రూ॥ ఇవ్వమని నాకొక రోజు ఫోన్ చేసి చెప్పిరి. ఎవరైనా విద్యార్థి వైద్య కళాశాలలో చదవగోరినచో అతని ఖర్చు మొత్తం నేను భరిస్తానని నాకు చెప్పిరి.

వారి ఒక మిత్రులు హాఫిజ్ అబ్దుల్ ఖయ్యూమ్ గారిట్లు వ్రాసిరి. ఒక రోజు మధ్యాహ్నం డా॥ గారు మా ఇంటికి వచ్చి ఇట్లనిరి. ఒక అనాథ రోగికి రక్తము అవసరమున్నందున నేనొక యూనిట్ రక్తమిచ్చినాను. ఇంకో యూనిట్ అవసరమున్నది. అది మీరివ్వగలరని నా కోరిక.

తాహిర్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్ కొరకు పరికరాలు పంపేవారు. శస్త్ర చికిత్సకు అవసరమగు స్టాండ్ లాంటివి. ఆసుపత్రికి సేవ చేయుటలో నాకు గర్వముగా నుండునని అనేవారు. సంస్థకు భారము కాకుండా రబ్వాలో గృహము నిర్మించాలని వుందని వారనేవారు. అమెరికాలో వున్నను పిల్లల శిక్షణ గూర్చి స్వయముగా ప్రత్యేక శ్రద్ధ తీసుకునేవారు అందుకే పిల్లల శిక్షణ గురించి వారు సంతృప్తి కలిగి వుండిరి.

వారి మరొక మిత్రుడు ఇట్లనెను. మా మధ్య సోదరుల బంధముండెను. ఈ సం॥ శనివారము రాత్రి వారు రబ్వా చేరి వెంటనే ఫోన్ చేసి నన్ను రమ్మనిరి. రాత్రి 10 గం॥ అయినందున విశ్రాంతి

తీసుకోగలరని నేను చెప్పితిని. కాని ఇప్పుడే రమ్మని వారు చెప్పిరి. కలిసిన తర్వాత ఎంతో ప్రేమతో ఒక క్రొత్త స్టెతస్కోప్ (గుండె, ఊపిరితిత్తులు, అంగధ్వనుల పరీక్షలలో ఉపయోగించు శ్రవణ పరికరము) బహుకరించిరి. దానిని ప్రత్యేకంగా తెచ్చిరి. నమాజుల గురించి ఖిబ్ల ఎటని అడిగిరి. రాత్రి 11.15 వరకు మాట్లాడుకున్నాము. నేను 11.15 సమయమున ఖుదా హాఫిజ్ అని వెళ్ళిపోయినాను. ఉ॥ కొన్ని గంటల తర్వాతనే బహిష్తి మఖ్బరహ్ పోయి అక్కడే ప్రాణాలు సమర్పించిరి.

Dawn పత్రిక వెబ్సైట్‌లో డా॥ గారి మరణము ప్రాణ త్యాగమును ప్రస్తావించుచు అహ్మదియ్య సంస్థ వ్యతిరేకత గురించి కూడ ఇట్లు వివరించెను. డా॥ మహ్ది అలీ ఖమర్ గారు సాధారణ వైద్యులు కాదు. అమెరికన్ కాలెజ్ ఆఫ్ కార్డియాలోజి నుండి యంగ్ ఇన్వెస్టిగేటర్ అవార్డు వారు పొందిరి. 2003,04 సం॥లలో అమెరికా ఉత్తమ ఫిజిషియన్‌లలో వారు లెక్కించబడిరి. ఇంకా 2005 నుండి 2007 వరకు వరుసగా మూడు సం॥లు, తర్వాత 2009 నుండి 2012 వరకు వరుసగా నాలుగు సం॥లు అమెరికాలో ఉత్తమ కార్డియాలోజిస్ట్‌గా పరిగణించబడిరి. అమెరికన్ మెడికల్ అసోసియేషన్ తరపున ఫిజీషియన్ రికన్నైజేషన్ అవార్డు కూడ పొందిరి. పత్రికా వారింకా ఇట్లు వ్రాసిరి. మహ్ది గారు ఇంటర్నెట్‌లో తన ప్రోఫైల్‌లో వారి ఆనందమయ చిత్రముండెను. అందులో ఇట్లు వ్రాసినట్లు మేము చూచితిమి. నేను ఉత్తమ వృత్తిని నాణ్యతతో కొనసాగించుచు రోగికి ఉత్తమ సేవలందించి నేను పనిచేయుచున్న సంస్థల ప్రగతికి పాటుపడాలని నమ్ముతాను. వృత్తిపర బాధ్యతలను ప్రామాణికము, సత్యము, నిజాయితితో నిర్వహించుటకు ప్రాధాన్యతనిత్తును. నిశ్చయముగా ప్రామాణికము, సత్యము, నిజాయితితో వీటన్నిటిని వారు నిర్వహించిరి.

చివరలో వ్రాయువారిట్లు వ్రాసెను. డా॥ మహ్ది అలీ ఖమర్ ! నిన్ను రక్షించనందుకు నేను క్షమాపణ కోరుచున్నాను. కాని నేను ఈ హింసకు వ్యతిరేకంగా పిలుపు ఇచ్చినాను. రేపు నా పిలుపు వినకుండా వుండకూడదని నేను నా రక్షణను ప్రమాదములో పడవేసినాను.

మరల పాకిస్తాన్, అమెరికా, కెనడా, ఇంగ్లాండ్‌లోని అనేక పత్రికలు ఈ క్రూరమైన హత్య, మానవత్వాన్ని మంటగలిపే కార్యమును గట్టిగా నిందించినవి. ఇప్పటి వరకు ఈ వార్త 30 కంటే ఎక్కువ పత్రికలలో ప్రచురితమైనది. ఈ పత్రికలలో డా॥ మహ్ది అలీ ఖమర్ షహీద్ గారి క్రూరమైన హత్య ను తెలుపుచు అహ్మదియ్య సంస్థ పరిచయముతో పాటు గత దశాబ్దాల నుండి జరుగుచున్న హింసను కూడ చాలా వివరంగా చర్చించినవి. ఈ పత్రికలన్ని అహ్మదియ్య సంస్థ పరిచయమును వ్రాయుచు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేరును, ప్రవక్తుత్వ, మసీహ్ అను ప్రకటనను కూడ ప్రస్తావించి అహ్మదియ్య సంస్థ ఒక శాంతిని ఆశించు, జిహాద్ మాటున అమాయకులను హత్య చేయుటను నిందించునని కూడ వ్రాసిరి. ఇంకా పలు పత్రికలు సంస్థ ప్రగతి కార్యములను కూడ కొనయాడినవి. వీరు ప్రాణమిచ్చి కూడ ప్రచారమునకు నవీన మార్గములను తెరిచి, ప్రపంచానికి అహ్మదియ్య సంస్థను పరిచయం చేసి పోయిరి.

ప్రపంచ స్థాయి ఖ్యాతి గడించిన అమెరికా వాల్ స్ట్రీట్ పత్రిక ప్రపంచములో అనేక ప్రాంతాలలో ప్రచురితమగును. దాని విలేఖరి ఈ హత్యా సంఘటన, అహ్మదియ్య సంస్థ పరిచయము, సంస్థకు విరుద్ధముగా కొనసాగుచున్న హింసలను ప్రస్తావించిన తర్వాత పాకిస్తాన్ మానవ హక్కుల సంఘం అధ్యక్షురాలి స్పందనను ప్రచురించెను. పాకిస్తాన్‌లో సాధారణంగా అల్ప సంఖ్యాకులందరు హింసకు గురగుచున్నారు. కాని అహ్మదీయులపై హింస ఎక్కువే జరుగుచున్నది. పాకిస్తాన్‌లో అనేక ప్రాంతీయ పత్రికలు అహ్మదీయులకు విరుద్ధముగా వార్తలు ప్రచురించుతాయి. క్రైస్తవ సోదరులెవరైనా ఉగ్రవాదనికి బలైనచో దేశ ప్రధాన మంత్రి బాధితులను పరామర్శించుటకు స్వయాన వెళ్తారు. కాని అహ్మదీయుల పక్షాన నిలిచే వారెవరు లేరు. అహ్మదీయుల పక్షాన అల్లాహ్ వుంటాడు, భవిష్యత్తులో కూడ వుండునని హుజూర్ అనిరి. డా॥ గారి మిత్రుడు డా॥ శాంత నౌ సిన్హా ఇంటర్వ్యూ కూడ విలేఖరి ప్రచురించెను. షహీద్ గురించి డా॥ సిన్హా

ఇట్లనిరి. నేను నా జీవితములో వారి కంటే ఎక్కువ నిజాయితిపరున్ని, సత్యవాదున్ని చూడలేదు. వారి శరీరములో ఒక్కటి కూడ బాధించే అవయవము లేకుండెను. మానవ సేవలో చాలా పాల్గొను వారు. వారితో ఇట్లు జరుగునని తెలిసినను మానవ సేవ కొరకే పాకిస్తాన్ పోయిరి. మానవ సేవ చేయుటకు పాకిస్తాన్ పోయిన ఒక గొప్ప ప్రవర్తన గల వ్యక్తి ఎట్లు క్రూరంగా హత్య చేయబడెనో ప్రజలందరికి తెలియాలని నా కోరిక.

ఏది ఏమైనా అమరుడు తన జీవితములో కూడ విజయములను చూసెను. మానవ సేవ చేసెను. అల్లాహ్ వద్ద శాశ్వత జీవితము లభించే మరణము పొందెను. మన ఈ ప్రియమైన సోదరునికి అల్లాహ్ స్వర్గములో ఉన్నత స్థానము అందించుగాక! క్షణ క్షణం అభివృద్ధి చెందుచు అతని ప్రియుల పాదాలలో చోటు పొందుగాక! వారి భార్యా పిల్లలను కూడ అల్లాహ్ తన స్వీయ రక్షణలో వుంచుకొనుగాక. డా॥ షహీద్ గారి పుణ్య కోరికలు, పిల్లల కొరకు వారు చేసిన దుఆలను ఆమోదించుగాక!

నేనింతకు ముందు చెప్పినట్లు శత్రువును ఓడించుటకు, మన ప్రగతికి అతి పెద్ద ఆయుధంగా మన దగ్గర దుఆలే వున్నవి. కాని అల్లాహ్ బాహ్య ప్రయత్నాలను కూడ సూచించెను. కనుక అటు వైపు శ్రద్ధ వహించవలసిన అవసరము గలదు. కనుక ఈ సంఘటన నేపథ్యంలో రబ్వాలో మరింత జాగ్రత్తగా, చురుకుగా వుండవలసిన అవసరము గలదు. తమ ప్రణాళికలు, వసతులను ఉత్తమ దశకు చేర్చి అల్లాహ్‌కే సమస్యను వదులుము. రబ్వాలో ప్రతి పౌరుడు జాగ్రత్తగా వుండవలెను. ఈ ప్రియమైన అమరుడు రబ్వా భూభాగంలో తన రక్తమును ధారపోసి దుఆ, ప్రణాళికల వైపు మన దృష్టి మరల్చెను. ప్రపంచ అహ్మదీయులు కూడ పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు అధికాధికముగా దుఆ చేయగలరు. ఎందుకనగా వారు భరించలేని పరిస్థితులలో నివసించుచున్నారు. ఈ పరిస్థితులు కఠినమగుచున్నవి. అల్లాహ్ మనకీ అనుగ్రహము కల్గించుగాక! ఇప్పుడైతే దేశం మొత్తం హింసలతో కూడిన కథగా మారినది. కొద్ది రోజుల క్రితం హైకోర్టులో ఒక స్త్రీ రాళ్ళతో కొట్టి కొట్టి హతమార్చబడెను. అక్కడ ప్రతి రోజు రక్తపాతము జరుగుచున్నది. పాకిస్తాన్‌లో ప్రతి ఒక్కరిపై జరుగుచున్న హింస అల్లాహ్, అతని ప్రవక్త పేరున జరుగుచున్నది. మానవ ఉపకారి, దయాసాగరుడైన ప్రవక్త పేరున జరుగుచున్నది. ఈ విషయము వలన మనకు భరించలేని దు:ఖము కలుగును. కనీసం అల్లాహ్, ప్రవక్త పేరున దౌర్జన్యము చేయకుము. ఆ మానవజాతి ఉపకారి, దయాసాగరుని పేరున హింసలకు పాల్పడకుము. ఇస్లాంను అపనిందకు గురిచేయకుము. కాని వారెటు పోవుచున్నారో వారికి అర్థము కావడం లేదు. అల్లాహ్ ఆజ్ఞ వచ్చినప్పుడు తప్పక వచ్చును కూడ. వీరు నామరూపాలు కోల్పోవుదురు. హింసకు పాల్పడుచున్న వారుండరు, హింసను ప్రోత్సహించుచున్న వారు కూడ వుండరు. కావున మనము అధికాధికముగా దుఆలు చేయవలెను. అల్లాహ్ ఈ కఠిన పండితుల చెర నుండి ప్రజలకు విముక్తి కల్పించి, వాస్తవమును గ్రహించి ఈ కాలపు ఇమామ్‌ను గుర్తించేటట్లు చేయుగాక! జుమా నమాజ్ తర్వాత నేను అమరుని పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చేయించెదను. ఇన్షాఅల్లాహ్.

*Summary by : Nazarat Nashr-o-Ishat Qadian,*
*Telugu Translation by : Hafiz Syed Rasool Niyaz,*
*Telugu Desk Ahmadiyya Mohalla, P.O.: Qadian,*
*Dist: Gurdaspur, Pin: 143 516, Punjab*